శబరిమలలో పోటెత్తిన అయ్యప్ప భక్తులు - భక్తులకు ప్రభుత్వం కనీస వసతులు ఏర్పాటు

ఉరవకొండ, జనవరి 6 (అనంత ప్రభ)
శబరిమలై అయ్యప్ప స్వామి భక్తులతో పోటెత్తింది. 24 గంటల్లో లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయ్యప్ప స్వామి సర్వ దర్శనానికి 10 గంటలు సమయం పడుతోంది. స్పాట్ దర్శనానికి 20 వేల టికెట్లు ఇచ్చిన ట్రస్టుపేర్కొంది.
పంబ నుంచి సన్నిదానం వరకు భారీగా క్యూలైన్లలో వేచివున్న అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయ్యప్ప నామస్మరణతో దేవస్థానం మార్మోగింది.

ఎస్సీ కుల గణనా పారదర్శకంగా చేయాలి -ఎమ్మార్పీఎస్

ఉరవకొండ, జనవరి 6 (అనంత ప్రభ)
తప్పులు లేకుండా జవాబుదారీతనంగా, పారదర్శకంగా ఎస్సీ కుల గణన సర్వే చేయాలని, ఒకవేళ తప్పులు జరిగితే అందుకు సంపూర్ణ బాధ్యులు సర్వే అధికారులదే అంటూ మందకృష్ణ మాదిగ జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎల్లప్ప మాదిగ, ఎర్రి స్వామి రమేష్ కోదండరాములు సోమవారం తాసిల్దార్, ఎంపీడీవోలకు వేరువేరు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్లప్ప మాదిగ మాట్లాడుతూ
ఏపీ ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రాజీవ్ రంజాన్ మిశ్రాను కమిషనర్ గా నియమించింది. ఎస్సీ కుల గణన పారదర్శకంగా జరిపి ప్రతి గ్రామ సచివాలయంలోనూ ప్రదర్శించాలి. ప్రతి గ్రామంలో దండోరా వేయించి ఎస్సీ కులగణన, సోషల్ ఆడిట్ చేసి సక్రమమైన నివేదిక సమర్పించాలి. కొన్ని గ్రామాల్లో ఎస్సీ మాదిగ బదులు ఎస్సీ ఆది ఆంధ్ర అని నమోదు చేశారని ఆరోపించారు. కొన్ని జాబితాలో మాదిగ ఆని నమోదు చేసి హిందూ మతం అనేది లేదని ఆరోపించారు. మరికొన్ని గ్రామాల్లో కొందరి పేర్లు సర్వేలో లేవని అలా చేయటం వల్ల నష్టపోయేది మాదిగ లేదని వారు పేర్కొన్నారు.
ఉప కులాలతో సహా ఎస్సీ మాల అయితే మాల హిందువులని, ఎస్సీ మాదిగ అయితే మాదిగ హిందూ అని రికార్డుల్లో తప్పకుండా నమోదు చేయాలి.
కుల గణన పారదర్శకంగా జవాబుదారీతనంగా చేయాలి. ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే చేసి తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి. ఒకవేళ తప్పులు జరిగితే అందుకు సంపూర్ణ బాధ్యులు సర్వే అధికారులదే అని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్లప్ప మాదిగ, ఎర్రి స్వామి, రమేష్,కోదండ రాములు తదితరులు పేర్కొంటూతహసీల్దార్, ఎం పి డీ ఓ లకు వినతిపత్రం సమర్పించారు

మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయండి

పుట్టపర్తి, జనవరి 6 (అనంత ప్రభ)
అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ సదస్సులు, వివిధ కోర్టు కేసులు, కేంద్ర, రాష్ట్ర, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ నుంచి వచ్చిన వినతలు, పలు రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ లను, ఎమ్మార్వోలను ఆదేశించారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. జాతీయ ఎస్టీ కమిషన్ నుంచి, ఎస్సీ కమిషన్ నుంచి , అలాగే రాష్ట్ర, ఎస్సీ కమిషన్ నుంచి, ఎస్టి కమిషన్ నుంచి వచ్చిన వినితులను సమగ్రంగా క్షేత్ర-స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు, వీటిలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భారత ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (దౌర్జన్యాల నిరోధక) (సవరణ) రూల్స్, 2016 వెలుగులో, సవరించిన నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆమేరకు త్వరితగతిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అధికారులు ఆదేశించారు
పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారాఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. భూ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్ర దిగ్భ్రాంతి

అనంతపురం, జనవరి 6 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు సీనియర్ పాత్రికేయుడు జెమిని ప్రసాద్ మృతిపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేవాప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా ప్రతినిధిగా ఉంటూ అనేక సేవలు అందించిన ప్రసాద్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. సిటీ కేబుల్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలం పాటు మీడియా రంగంలో పనిచేసిన ఆయన సేవలు వెలకట్టలేనవన్నారు. ఏ రోజు స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన పనిచేయలేదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అంత్యక్రియలకు అవసరమైన సహాయ సహకారాలు కచ్చితంగా తమ వైపు నుంచి ఉంటాయని స్పష్టం చేశారు.

ఏవో రాంప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ క్రిమినల్ కేసులను నమోదు చేయాలి

గుంతకల్లు, జనవరి 6 (అనంత ప్రభ)
గుంతకల్లు నగరంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ మహిళలను లైంగిక వేధింపులకు గురిచేయడం , పారిశుద్ధ్య కార్మికులను, సెక్యూరిటీ గార్డ్స్ ను బెదిరించి బూతులు తిడుతూ వారితో డబ్బులు వసూలు చేస్తూ వారిని మానసికంగా వేధించడం, డాక్టర్లను ఏకవచనముతో మాట్లాడడం, హాస్పిటల్ బిల్లులకు పర్సెంటేజీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ తన వికృతి చేష్టలతో బెదిరించినందుకు పై విషయాల పైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో 26/1/2024 తేదీన హాస్పటల్ సూపర్డెంట్ గారికి ఇవ్వడం జరిగినది . అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి 2024 డిసెంబర్ 28వ తారీఖున ఏవో రాంప్రసాద్ మీద ఎంక్వైరీ కమిటీ వేసి విచారణ జరిపిన ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తెలుపుతూ వెంటనే ప్రభుత్వం స్పందించి పై విషయం మీద పరిశీలించి ఏవో రాంప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ, మహిళలను లైంగికంగా వేదించినందుకు క్రిమినల్ కేసులను నమోదు చేయాలని కోర-ుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు ఏవో అలెగ్జాండర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, ఐఎఫ్టియు నాయకులు దావీదు , ఎర్రి స్వామి , నాగరాజు, ఓబుల్ రాజు, నారాయణస్వామి తదితరులు పాల్గొనడం జరిగినది .రాంప్రసాద్ పైన శాఖ పరమైన కేసులు పెట్టాలని కోరడం జరిగింది

ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, జనవరి 6 (అనంత ప్రభ)
శింగనమల మండలంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ జిల్లా స్థాయి అధికారులు,నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.హాజరయ్యారు.
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి వారికి సంబంధించిన సమస్యల అర్జీలు అందజేశారని వాటిలో అవకాశం ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించామని మిగిలిన అర్జీలను విచారించి, సమాచారాన్ని ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్జీకి సంబంధించిన సమస్యను నిర్ణీత సమయానికి పరిష్కరించే విధంగా చూస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే తెలిపారు.ఎక్కువగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు అధిక సంఖ్యలో రావడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ వర్గానికి చెందిన వారి భూములను కబ్జా చేయడమే కాకుండా చివరికి శ్మశాన భూములు కబ్జా చేసి గత తెలుగుదేశం హయాంలో మొదలుపెట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసిన ఘనత గత వైసిపి ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కూడేరు, జనవరి 6 (అనంత ప్రభ)
కూడేరు మండల ఎమ్మార్సీ నందు ఏపిటిఎఫ్ 257 ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఎంఈఓ- 2 సాయి కృష్ణ సార్, కరట్లపల్లి హెడ్మాస్టర్, ఆంజనేయులు సార్ గారు అదే విధంగా మండల అధ్యక్షులు సీతారామ రావు గారు, సెక్రెటరీ అడవి రాజు ,గౌరవ అధ్యక్షులు, సుధాకర్ రెడ్డి సారు ఎంటిఎస్ శ్రీధర్ సార్, రాఘవేంద్ర గోపీనాథ్, శైలజ మేడం, మానస మేడం, రాధిక మేడం , వెంకటరత్నమ్మ మేడం ,నందిని మేడం ఉమా సుమలత మంజుల మేడం, భార్గవి గీతా మేడం, భారతి మేడం కే భారతి, గీత రాణి, ఏంటీఎఫ్ రమేష్ బాబు, నారాయణ రమణ ప్రసాద్, వ,న్నూరు స్వామి ,ఎంసీ నాగరాజు రఫీ సారు ,అరుణ మేడం కె పద్మావతి, శ్రీనివాసులు సారు ఆనంద నాయక్, మండలంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చాలామంది పాల్గొనడం జరిగింది, ప్రభుత్వం వెంటనే ఐ ఆర్ ప్రకటించి పెండింగ్ లో ఉన్న డి ఎ ను వెంటనే ఇవ్వవలనే సంఘం కోరుచున్నది అదే విధంగా ఎం టి ఎస్ వారిని రెగ్యులరైజ్ చేయాలనే సంఘం కోరుతుంది.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి టెంకాయలు వేలం లో లక్ష 70 వేలు

ఆత్మకూరు, జనవరి 6 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు సోమవారం రోజున టెంకాయలు వేలం దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో , దేవదాయశాఖ పర్యవేక్షణ అధికారి వన్నూరు స్వామి సమక్షంలో కొబ్బరికాయలు (టెంకాయలు) అమ్ముకొను హక్కు వేలము నిర్వహించగా 1,70,000 /- (ఒక లక్ష డెబ్బై వేలు రూపాయలు) ఆదాయం వచ్చింది. గతంలో కంటే 10,000 ఎక్కువ ఆదాయం వచ్చింది . ఈ కార్యక్రమంలో , ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

8వతారీఖున పర్యటించే కేంద్ర కరువు బృంధము అన్నిమండలాలను పర్యటించి కరువు మండలాలుగా ప్రకటించాలి

ఐదవ పేజి తరువాయి

ఎకరాకు 25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారము, ఎ హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూ-పాయల నష్టపరిహారము ఇవ్వాలని, రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు వేంటనే ప్రారంబించాలని,శింగనమలచెరువు లోకలైజేషన్ అయిందని చెప్తున్నారు తప్ప నీటిని వదిలిన పరిస్థితి మాత్రం లేదు ఇప్పటికైనా సింగనమల చెరువుకి నీటిని వదలాలి మరియు సింగనమల రంగరాయ చెరువుల నుండి గతంలో లక్షల వెచ్చించి సల్కం చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయడం జరిగినది కానీ ఇప్పుడు కంపచెట్టుతో కాలవశిధిలమై సలకం చెరువుకు చెరుకు నీరు వచ్చే పరిస్థితి లేదు. కావున తక్షణమే ఫీడర్ ఛానల్ ను పునరుద్ధరించాలి మరోపక్క మిడ్ పెన్నార్ 5వ దక్షిణ కాలువ నుండి సలకం చెరువు ఆయకట్టు వరకు నీరు వచ్చే అవకాశం ఉంది గతంలో పాలకుల వైఫల్యం వల్ల నిధులు దుర్వినియోగమై చివరి ఆయకట్టు పనులు నిలిచిపోవడం జరిగినది ఇప్పటికైనా ఆ బైపాస్ కెనాల్ కాలువకు నిధులు కేటాయించి సలకం చెరువు ఆయకట్టుకు నీటిని వదిలితే దాదాపు 15 గ్రామాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా ఉంటాయి పైవాటితో పాటు ఈ క్రింది డిమాండ్లనుతక్షణమే అమలు చేయాలు

జిల్లాలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి.
నష్టపోయిన పంటలకు పంటల వారీగా నష్టపరిహారము ఇవ్వాలి.
పంటలభీమాలో సమూలమైనమార్పులుతీసుకురావాలి,ప్రభుత్వ రంగభీమాసంస్థలకు భీమా ప్రీమియాన్ని ప్రభుత్వమేచెల్లించాలి.
రైతుల తీసుకున్నఅన్ని రకాల పంట రుణాలను రద్దు చేయాలి.
లి వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలి.
నాణ్యమైనవిద్యుత్ ను రైతులకుఅందించాలి, బోరు బావులకు మీటర్లు బిగించేప్రక్రియను వెంటనే ఆపాలి .
బిందు తుంపర సేద్య పరికరాలు 90 శాతం సబ్సిడీతో రైతులు అందించాలి జిఎస్టి మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలి.
2023 పంట నష్టపరిహారం మిస్ మ్యాచ్ 1400 మంది రైతులకు 22. 11 కోట్ల రూపాయలు మొత్తం రైతులకు తక్షణమే అందించాలి.
గండికోట నుండి పుట్లూరు సుబ్బరాయ సాగర్ ఎత్తిపోతల పథకమునకు ఫైనాన్స్ క్లియర్ చేసి 3500 ఎకరాలు సాగులోకి తేవాలి.
2003 సఃచాగల్లు రిజర్వాయర్ పరిధిలోని ఉల్లికల్లు ఉల్లికంటిపల్లి గ్రామాల పునరావాస ప్యాకేజీని తక్షణమే గ్రామాలప్రజలఅందించాలి.
భూమిలేని నిరుపేదలకు రెండుహెక్టార్లు సాగుభూమిని పేదలకు పంచాలి.
చేనేతకార్మీకులకు ఋణాలు మాఫీ చేసి తిరిగి క్రోత్తఋణాలు ఇవ్వాలని అనేకమైనడిమాండ్లను జిల్లాకలెక్టర్ గారిదృష్టికీ తీసుకురావడముజరిగింది.
ఈ కార్యక్రమములో సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు మధు యాదవ్ మండల కార్యదర్శి చేనేత మధు సిపిఐ సీనియర్ నాయకులు రైతు సంఘంనారప్ప,రైతుసంఘము మండలఅధ్యక్షులు బయన్న సిపిఐ నాయకులు బండి వెంకటరాముడు ,శ్రీనివాసులు, చెన్నప్ప ,తాతయ్య, రామాంజనేయులు, ఆదెన్న, సుంకన్న, చికెన్ భాష, ఆదినారాయణ ,పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి.
ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..
మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమ-యంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..
మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..
ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.
ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..
ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.